
# నవభూమి
## తెలంగాణ
అనుబంధం
16 సెప్టెంబర్,2024 సోమవారం పేజీలు:9
www.epaper.navabhoomi.in



# ఎల్బీ నగర్ మెట్రో స్టేషన్‌లో హెల్త్ క్లినిక్ ప్రారంభం

**ఎల్బీనగర్-నవభూమి:** దేశంలోనే తొలిసారిగా హైదరాబాద్ మెట్రో స్టేషన్‌లో ఆరోగ్య సేవలు అందుబాటులో రావడం రాష్ట్రానికే గర్వకారణమని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. మిట్టా ఎక్స్‌లెన్స్ ఆధ్వర్యంలో ఆదివారం ఎల్‌బీ నగర్ మెట్రోస్టేషన్‌లో పాలీ హెల్త్ క్లినిక్‌ను మేయర్ ప్రారంభించారు. మొదటిసారిగా హెల్త్ ఏటీఎం అందుబాటులోకి వచ్చిందన్నారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి కూడా ప్రసంగించారు. మిట్టా ఎక్స్‌లెన్స్ ఛైర్మన్ డా. మిట్టా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ త్వరలో మియాపూర్, రాయదుర్గం మెట్రో స్టేషన్లలోనూ అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. 21 టెస్టులు ఉచితంగా చేయనున్నట్లు ప్రకటించారు. సంస్థ డైరెక్టర్లు డాక్టర్ నిఖిల్, సీనియర్ జర్నలిస్ట్ డా. మహ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.



## రూ.29లక్షలు పలికిన మైహెూం భూజా గణపతి లడ్డూ

# సర్జికల్ బ్లేడుతో ప్రియుడిపై దాడి

**కంటోన్మెంట్-నవభూమి:** ఓ నర్సు సర్జికల్ బ్లేడుతో ప్రియుడిపై దాడి చేసిన ఘటన బోయిన్‌పల్లి ఠాణా పరిధిలో జరిగింది. ఎస్సై శివశంకర్ వివరాల ప్రకారం.. న్యూబోయిన్‌పల్లి పెద్దతోకట్టకు చెందిన హరికృష్ణ (26) ప్లంబర్ పని చేస్తుంటాడు. ఇతను ఐదేళ్లుగా న్యూబోయిన్‌పల్లి కంసారిబజార్‌కు చెందిన ఓ నర్సును (23) ప్రేమిస్తున్నాడు. వీరిద్దరు వివాహం చేయాలని హరికృష్ణ తండ్రి యాదయ్యను కోరారు. ఇందుకు ఆయన ఏడాది పాటు ఆగితే చేస్తానన్నాడు.

ఈ నెల 14న రాత్రి 8 గంటల సమయంలో హరికృష్ణ వాకింగ్ చేయడానికి బయటకు వెళ్లాడు. కొద్దిసేపటికి యాదయ్యకు గుర్తుతెలియని వ్యక్తి ఫోన్ చేసి న్యూబోయిన్‌పల్లి జయనగర్‌కాలనీలో హరికృష్ణ, యువతి మధ్య గొడవ జరిగిందని, ఆమె సర్జికల్ బ్లేడుతో ప్రియుడి మెడపై దాడిచేసి పారిపోయిందని చెప్పాడు.



దీంతో యాదయ్య హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని కుమారుడిని ప్రైవేటు ఆసుపత్రికి తరలించి, ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఆత్మరక్షణకోసం కరాటే నేర్చుకోవాలి

- ప్రముఖ సీనియర్ నటుడు హీరో కరాటే మాస్టర్ సుమన్
- మొదటిసారిగా 22న యూసఫ్‌గూడా కోట్ల స్టేడియంలో
- జాతీయస్థాయి కుంపు కరాటే జాతీయ ఛాంపియన్షిప్ పోటీలు
- కుంపు కరాటే పోటీలను విజయవంతం చేయాలి: సుమన్

హైదరాబాద్, సెప్టెంబర్ 15, నవ భూమి ప్రతినిధి. ఆత్మ రక్షణ కోసం కరాటే విద్య నేర్చుకోవాల్సిన అవసరం ఉందని ప్రముఖ సీనియర్ నటుడు హీరో కరాటే మాస్టర్ సుమన్ అన్నారు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మొదటిసారిగా జాతీయస్థాయి కుంపు కరాటే జాతీయ ఛాంపియన్షిప్ 2024 ఈనెల 22న యూసఫ్ గూడా కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో పోటీలు జరుగుతున్నాయని ఈ పోటీలను విజయవంతం చేయాలని ఆయన కోరారు సింధు ఒక మహిళ మొదటిసారిగా కరాటే కుంకు పోడులు నిర్వహించడం గొప్ప విషయమని ఆయన అన్నారు కరాటే చిన్నపిల్లలతో పాటు తల్లిదండ్రులు కూడా నేర్చుకోవాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు కరాటే నేర్చుకోవడం వలన ఆత్మస్థైర్యం భయం లేకుండా ఉంటుందని ఆయన అన్నారు కరాటే వారికి బహుమతులు సర్టిఫికెట్లు ఈ సందర్భంగా కరాటే మాస్టర్లను ఘనంగా సత్కరించారు చీకటి ప్రవీణ్ జంతు ప్రేమికుడు కావాలా మానవుల కంటే జంతువులు ఎంతో శ్రేష్టకరమైనవని ఆయన చెప్పారు ప్రతి మనిషి కూడా రక్తదానం చేయడం వల్ల 305 సార్లు సంపత్ కుమార్ రక్తదానం చేయడం గొప్ప విషయమని ఆయన అన్నారు ఆత్మ రక్షణ కోసం కరాటే నేర్చుకోవాలని కొత్త విలువలతో కూడిన విద్యను మాస్టర్స్ అందించాలని ఆయన కోరారు కరాటే , కుంగ్ ఫు, దేని ప్రాముఖ్యత దానికి ఉంటుందని ఆయన చెప్పారు బిజెపి నాయకుడు, సంఘ సేవకులు చికోటి ప్రవీణ్ మాట్లాడుతూ కరాటే రంగంలో ఎంతోమంది సేవలను అందిస్తున్నారని ఒక మహిళ ముందుకు రావడం గొప్ప విషయమని మాస్టర్ సింధును అభినందించారు మాస్టర్ లక్ష్మీ మాట్లాడుతూ రుద్రమదేవి పేరు మీద ఫౌండేషన్ ఏర్పాటు చేసి చాలామందికి కరాటే కుంగ్ ఫు నేర్పిస్తున్నానని చెప్పారు సింధు నిర్వహించే జాతీయస్థాయి మార్షల్ ఆర్ట్స్ పోటీలను విజయవంతం చేయాలని కోరారు ఈ సమావేశంలో సంపత్ కుమార్ జబర్దస్త్ వాసు, ప్రభాకర్, కన్నన్ మాస్టర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా కరాటే మాస్టర్స్ ఘనంగా సత్కరించారు



# గణేష్ మండపం వద్ద దీపాలతో అలంకరణ



**కాటారం,సెప్టెంబర్ 15 నవభూమి ప్రతినిధి:** కాటారం మండల కేంద్రంలోని గారెపల్లి లో గల కొట్టే ప్రభాకర్ ఇంటి వద్ద ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద గణపతి నవరాత్రుల్లో తొమ్మిదవ రోజులో భాగంగా ఆదివారం సాయంత్రం భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని గణేష్ మండపం ముందు పిండి దీపాలతో రకరకాల చిత్రాలలో అలంకరణ చేశారు. ఈ దీపాల అలంకరణతో ఆ ప్రదేశమంతా ప్రకాశ వంతంగా ఏర్పడింది. ఈ కార్యక్రమంలో కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్,ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

## చత్రపతి యువజన సంఘం సభ్యులు



**నర్సాపూర్ నవభూమి:** అంగరంగ వైభవంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు వాడ వాడాలా నిర్వహిస్తూ గణనాథునికి పూజలు నిర్వహిస్తూ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండి పాడి పంటలు సమృద్ధిగా పండాలని భగవంతుని కోరుకుంటున్నామని చత్రపతి యువజన సంఘం సభ్యులు అన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చివరి రోజైన ఆదివారం నాడు మండల కేంద్రమైన కొల్చారం లో చత్రపతి యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద పాలాట హేమలత, అశోక్ గౌడ్, క్రాంతి కిరణ్ గౌడ్ గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు గ్రామ పురోహితులు కోలాచాల హర్షవర్ధన్ శర్మ మంత్రోచ్ఛరణల మధ్య పూజలు నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు జశ్వంత్, దీక్షిత్ గౌడ్ ,సాకేత్, విక్కీ, సాయి రెడ్డి, శ్రీధర్, సాయికుమార్, సంజయ్ గౌడ్, పెట్టారి సాయికుమార్, ప్రేమ్ కుమార్, ప్రసాద్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భక్తాంజనేయ స్వామి ఆలయంలో దీపాలతో అలంకరణ



**కాటారం,సెప్టెంబర్ 15 నవభూమి ప్రతినిధి:** కాటారం మండల కేంద్రంలోని గారెపల్లి హనుమాన్ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద గణపతి నవరాత్రుల్లో తొమ్మిదవ రోజులో భాగంగా ఆదివారం సాయంత్రం భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని గణేష్ మండపం ముందు పిండి దీపాలతో రకరకాల చిత్రాలలో అలంకరణ చేశారు. ఈ దీపాలతో ఆలయ ప్రాంగణమంతా ప్రకాశ వంతంగా ఏర్పడింది. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లాలోని ఎన్కతల గ్రామంలో ఘనంగా వినాయక నిమజ్జనం కార్యక్రమం







**వికారాబాద్ సెప్టెంబర్ 15 నవభూమి జిల్లా ప్రతినిధి** వికారాబాద్ జిల్లాలోని ఎన్కథల గ్రామంలో దాదాపు సభ్యులు వినాయక విగ్రహాలు ఊరేగింపుగా వెళ్లి నిమజ్జనా కార్యక్రమానికి బయలుదేరారు కోలాటం ఆట పోటీలతో భజన మండలిక సంఘం సభ్యుల ప్రజలు డీజే డ్యాన్సులతో కాజా బజ్జంత్రీలతో పాటల పాటలతో ఊరేగింపుగా తరలించారు చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ అనంతయ్య ప్రవీణ్ కుమార్ భాను కిరణ్ మహేందర్ నాగరాజు చంద్రయ్య హనుమాన్ మందిరంలో ప్రతిష్టించిన వినాయక విగ్రహానికి నారాయణరెడ్డి ఎల్లారెడ్డి నాగరాజు ప్రతాపరెడ్డి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీకాంత్ గౌడ్ మైపాల్ రెడ్డి శ్రీరాములు పాల్గొన్నారు

# నెల రోజులుగా పైప్‌లైన్ లీకేజీ - పట్టించుకోని అధికారులు





**కాటారం,సెప్టెంబర్ 15 నవభూమి ప్రతినిధి:** కాటారం మండల కేంద్రం లోని గారెపల్లి నుండి మహాదేవపూర్ జాతీయ రహదారి పై తెలంగాణ గ్రామీణ బ్యాంక్ దగ్గర నేషనల్ హైవే వాళ్ళు బస్ షెల్టర్ నిర్మించారు. ఆ బస్ షెల్టర్ ప్రక్కన గత నెల రోజుల నుండి పైప్ లైన్ లీకయి నీరు వృధాగా డ్రైనేజీ లోకి వెళ్తుంది. ఆ పైప్ లైన్ మిషన్ భగీరథ లేదా జెన్కో పైప్ లైన్ నా తెలియదు. కానీ నీరు మాత్రం భారీగా లీకై డ్రైనేజీ లో కలుస్తుంది. నీరు జాతీయ రహదారి పై చేరి వాహన దారులకు ఇబ్బందికరంగా తయారైంది. ఆదివారం సాయంత్రం ఓ గేదే నీళ్ళ కోసం అటువైపు వెళ్ళి మొత్తం వాటర్లో,నీటి గుంతలో పడి దిగబడి పోయింది. అటువైపు వెళ్తున్న పాదచారులు చూసి గేదెను బయటకు తీశారు. పెద్ద గుంతగా తయారైంది. నెల రోజుల నుండి పైప్ లైన్ లీకేజీ అవుతుందని, ఎవరికి ఎన్నిసార్లు చెప్పినా ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇండ్ల ముందుకు నీరు వచ్చి బయటకు రాలేక పోతున్నామని,ఇంటి ముందు అంత బురుద మయమైందని పలు కుటుంబ యజమానులు వారి ఆవేదనను వ్యక్త పరుస్తున్నారు. ఏది ఏమైనా అతి తొందరగా దీనికి సంబంధించిన అధికారులు స్పందించి ఈ పైప్ లైన్ లీకేజీ పునరుద్దరణ చేసి నీటిని వృధా కాకుండా, పశువులకు ప్రాణ నష్టం జరుగకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

# తెలంగాణ రైతాంగ పోరాట చరిత్ర అధ్యయనం యాత్ర

- తెల్లరాల్లపల్లి లిటిల్ స్టార్స్ హైస్కూల్ ఉపాధ్యాయ విద్యార్థి బృందం రెండు రోజులపాటు తెలంగాణ రైతాంగ పోరాట చరిత్ర అధ్యయనం యాత్ర





**వీపనగండ్ల సెప్టెంబర్ 16 నవభూమి** పానుగల్ మండల తెల్లరాల్లపల్లి లిటిల్ స్టార్స్ హై స్కూల్ పాఠశాలఉపాధ్యాయ విద్యార్థి బృందం రెండు రోజులపాటు తెలంగాణ రైతాంగ పోరాట చరిత్ర అధ్యయనం యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ కాకం ఆంజనేయులు, ప్రిన్సిపల్ శేఖర్ యాదవ్ మాట్లాడుతూ,,, తెలంగాణ రైతాంగ పోరాటంలో అమరులైన వీరుల యొక్క గ్రామాలను సందర్శిస్తూ వారి చరిత్రను తెలుసుకుంటూ ఉపాధ్యాయులు విద్యార్థులు వారి స్ఫూర్తిని పొందుతున్నట్లు తెలిపారు. విద్యార్థులు జనగామ జిల్లాలో తెలంగాణ రైతాంగ పోరాటంలో అమరుడైన దొడ్డి కొమరయ్య గ్రామమైన కడివేండి స్థూపాన్ని,ఆయన మరణించిన ప్రదేశాన్ని,షేక్ బందగి పోరాటం తెలుసుకొని స్తూపాన్ని సమాధిని,నేటికీ బతికున్న తెలంగాణ సాయుధ పోరాట వీరుడు దర్శ్యా నాయక్ ను కలుసుకొని ఆనాటి పోరాట నేపథ్యన్ని తెలుసుకొవడం చాలా అద్భుతంగా ఉందని అన్నారు. అదేవిధంగా ఆనాటి విసునూరు దేశముఖ్ రామచంద్రారెడ్డి గడిని,నిజాం సైన్యాన్ని గడగడలాడించిన పాలకుర్తి కి చెందిన గ్రామాన్ని సందర్శించి ఆమె విగ్రహానికి నివాళి అర్పించి, సహజ కవి పోతన పుట్టిన బమ్మెర గ్రామాలలో పోతన సమాధిని సందర్శించారు. అదేవిధంగా తెలంగాణ పోరాట అమరులైనటువంటి వీర బైరాన్ పల్లిని సందర్శించి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను తెలుసుకోవడం చాలా ఆనందంగా ఉందని, మేము కూడా అమరుల స్ఫూర్తితో తమ సమాజ నిర్మాణం కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో30 మంది ఉపాధ్యాయులు,150 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## సాయిబాబా గుడిలో సహస్ర దీపారాధన



**చొప్పదండి, సెప్టెంబర్ 15 (నవభూమి):** విఘ్నేశ్వరస్వామి నవరాత్రోత్సవాల సందర్భంగా సాయిబాబా మందిరంలో దీపారాధన,నైవేద్యాలు కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ముఖ్య అథిదిగా మున్సిపల్ వైస్ చైర్మన్ ఇప్పనఫల్లి విజయలక్ష్మి, బి జె పి నేత చెపూరి సత్యనారాయణ, కౌన్సిలర్ కొత్తూరి స్వతంత్ర భారతి జ్యోతి ప్రజ్వలన చేసి దీపోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు సాయిబాబా ఆలయ కమిటి సభ్యులు దండె లింగన్న, దూస రాము, సేవా సమితి సభ్యులు విస్తృత ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు దూస లక్ష్మినర్సయ్య, పిట్టల లచ్చున్న,కొత్తపెల్లి శ్రీనివాస్, సేవా సమితి సభ్యులు దండె లావణ్య, దూస లావణ్య , తాటికొండ స్వప్న, దూస అరుణ, పిట్టల పద్మావతి, మంద విజయ,సిరిపురం లక్ష్మి, కొత్తపెల్లి మంజుల, బ్రహ్మణపెల్లి లత పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

**చొప్పదండి,సెప్టెంబర్15(నవభూమి):** నలుగురు లబ్దిదారులకు లక్ష ఇరవై ఎనిమిది వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆర్నకొండలో పంపిణీ చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్, కౌన్సిలర్ పెరుమండ్ల గంగయ్య,డైరెక్టర్ జక్కుల అనిల్ కుమార్, నిజనపురం చందు, మచ్చ రమేష్, గంగారాం, కేతిరెడ్డీ మణిశంకర్ రెడ్డి,జక్కుల జనార్దన్, సోమిడి శ్రీనివాస్, ఇరుకుల్ల సంతోష్, ఎల్లల సంతోష్ రెడ్డి,గడ్డం తిరుపతి రెడ్డి, బండారి రమేష్, దొంత శ్రీధర్ పాల్గొన్నారు.

## భక్తాంజనేయ దేవాలయాల్లో భజన, అన్న ప్రసాదాలు

**చొప్పదండి, సెప్టెంబర్ 15 (నవభూమి):** విగ్నేశ్వర స్వామి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తాంజనేయ దేవాలయాల్లో ఆదివారం భజన, అన్న ప్రసాదం కార్యక్రమాలు నిర్వహించారు. పోస్ట్ ఆఫీస్ ఆంజనేయ ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు షిరిడి సాయి భజన మండలి ఆధ్వర్యంలో భజనలు జరిగాయి. అనంతరం అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. కాగా చొప్పదండి వివేకానంద యూత్ క్లబ్, గ్రెయిన్ మార్కెట్ ఆంజనేయస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వినాయక మంటపం వద్ద అన్న ప్రసాదం నిర్వహించారు.

## మానుకోటలో మహా అన్నదాన కార్యక్రమం



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో నవభూమి-** మహాగణపతి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా ఆదివారం మానుకోట పట్టణంలో నవరాత్రుల సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికార ప్రతినిధి కాట భాస్కర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అన్నదాన కార్యక్రమంలో భారీగా భక్తులు పాల్గొన్నారు రమేష్, మిట్ట కంటి నర్సిరెడ్డి, వద్దివెంకన్న, కనుక టి విజయ్ వద్ది నాగేష్, సన్నూరు బ్రాహ్మణ చారి, వద్ది రమేష్, ఎస్కే గఫూర్, సుమన్ ఘంటసాల సాయి, వద్ద బన్నీ, కొద్ది సాయిరాజ్, గని, చిక్కుల వెంకన్న, పొన్నం జానీ, మద్ది సురేష్, రాజేష్, గార్లపాటి హరీష్, వద్ది సతీష్ రావుల రామకృష్ణ రవి పోతురాజు తదితరులు నవరాత్రి ఉత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు

## కమ్యూనిస్టుల వీరోచిత త్యాగాలతోనే
# ఆనాటి తెలంగాణలో వెట్టి చాకిరి విముక్తి

- నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు





**కురవి సెప్టెంబర్ 15 నవభూమి:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం లో కమ్యూనిస్టుల విరోచత త్యాగాలతో నాటి తెలంగాణలో వెట్టి చాకిరి, బానిస బతుకుల విముక్తి కావింపబడ్డాయని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు. సిపిఐ కొరవి మండల సమితి ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 76వ వార్షికోత్సవ నారోత్సవాలలో భాగంగా అమరవీరుల స్తూపం దగ్గర జండా ఆవిష్కరణ నాటి తెలంగాణ వీరులకు జోహార్లు అర్పించి ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ భూస్వామ్య శక్తుల దోపిడీ దొరల ఆగడాలు, రజాకార్ల దాడుల, నిజాం నిరంకుశ పాలనపై కమ్యూనిస్టుల నాయకత్వంలో మహొన్నతమైన ఉద్యమాన్ని సాగించి 3000 మంది ప్రాణాలను బలిపెట్టి 10 లక్షల ఎకరాల భూమిని పంచి ఎలాది గ్రామాలను విముక్తి చేసిన ఘనమైన చరిత్రను మసిపూసి మారేడు కాయలు చేసే విధంగా రెండు మతాల మధ్య పోరాటంగా చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ శక్తులకు సరైన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ముమ్మాటికీ కమ్యూనిస్టుల విరోచత పోరాటాల వలన నైజాం తోక ముడిచి, నాటి హైదరాబాద్ సంస్థానం భారత్ లో విలీనం కావడానికి తగ్గ పరిస్థితులు ఏర్పడ్డాయనేది, సత్యమని అన్నారు. సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న,బుర్ర సమ్మయ్య,తురక రమేష్, బుడమ వెంకన్న, దూది కట్ల సారయ్య, పెద్ది శ్రీను,బాబు,నాగేశ్వరరావు, వెంకన్న,సరస్వతి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# నూతన యస్సైని కలిసిన ఎస్ఎఫ్ఐ నాయకులు

- శాంతిభద్రతలు కాపాడటంలో జిల్లాలోనే ముందంజలో నిలవాలి
- ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కో-కన్వీనర్ గంధసిరి జ్యోతిబసు



**కురవి సెప్టెంబర్15 నవభూమి:** ఇటీవల నూతన ఎస్సైగా బాధ్యతలు తీసుకున్న గండ్రాతి సతీష్ ను ఎస్ఎఫ్ఐ కురవి మండల కమిటీ ఆధ్వర్యంలో శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా జ్యోతిబసు మాట్లాడుతూ కురవి మండల కేంద్రంలోని శాంతిభద్రతలు కాపాడుతూ జిల్లాలోని మొదటిగా నిలవాలని అన్నారు. అదే విధంగా మండల కేంద్రంలోని అగ్రకుల అహంకారంతో అట్టడుగు వర్గాలైనటువంటి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజల పైన దాడులు జరుగుతున్నాయని, న్యాయం చేసే విధంగా చూడాలని కోరారు, రాత్రి సమయంలో కురవి మండల కేంద్రంలోని గుడి సెంటర్లో స్పెషల్ రైడ్ నిర్వహించాలని కోరారు.ఈ రోజులలో మహిళలపై జరుగుతున్నటువంటి దాడులను షీ టీమ్స్ ద్వారా ప్రభుత్వ పాఠశాలలో, హాస్టల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. నిర్భయ,ఫోక్సో చట్టాలను విద్యార్థులకు తెలియజేయాలని విద్యార్థులు మత్తుకు గురవుతున్నారన్నారు. అలాగే అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు కొలిపాక వీరేందర్ మండల నాయకులు భరత్, రఘు, రాము, వినయ్ పాల్గొన్నారు.

# సాగునీరిచ్చి ఆయకట్టు పంటలను కాపాడాలి

- సాగునీరు లేక పొట్ట దశ పంట ఎండిపోయే దుస్థితి
- యుద్ధ ప్రాతపదికన ఎగువ గండి పూడ్చి సాగునీరు అందించాలి
- కల్లూరు మండల సాగర్ ఆయకట్టు రైతులు



**కల్లూరు, నవభూమి, సెప్టెంబర్ 15:** స్థానిక మండలంలో సాగర్ ఆయకట్టు పరిధిలోని వరి పంట చిగురు పొట్ట దశకు చేరుకుందని, సాగునీరు లేక నేల బీటలు వారి, పంట ఎండిపోయే దశకు చేరిందని ఆయా గ్రామాల రైతులు లబోదిబో అంటున్నారు. ఇటీవల కాలంలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురవడంతో వరి పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా బయటకు వెళ్లాయని, రైతులు తెలిపారు. చిరు పొట్ట దశలో ఈ దశలో సాగునీరు అందించకపోతే పంట పొలాలు ఎండిపోయి తీవ్రంగా నష్టం వాటిల్లుతుందని చెండుపట్ల గ్రామానికి చెందిన రైతులు జక్కంపూడి కిషోర్ వల్లపనేని రవి, దొడ్డపనేని రవి, వల్లపునేని శ్రీనివాసరావులు తెలిపారు. ఇప్పటికే పంట పొలాల్లో సాగునీరు లేక నెరలిచ్చాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ రాష్ట్రంలో గుడిమేరుకు గండ్లు పడితే అక్కడి ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన గండ్లు పూడ్చటం జరిగిందని, సాగర్ ఎడమకాలపై ఎగువన పడ్డ గండిని సంబంధిత శాఖ అధికారులు ఆధునిక మిషనరీ అదనంగా వినియోగించి సత్వరమే గండ్లను పూడ్చి, సాగర్ కాలువ ద్వారా కొద్ది రోజుల్లో నీరు అందించకపోతే చేతికొచ్చిన పంట ఎండిపోయి రైతులు భారీగా నష్టపోవాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల, పొంగులేటిలు ఉన్నారని వెంటనే స్పందించి సాగునూరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు

# వికారాబాద్ జిల్లాలోని ఎన్కతల గ్రామంలో ఘనంగా వినాయక నిమజ్జనం కార్యక్రమం







**వికారాబాద్ సెప్టెంబర్ 15 నవభూమి జిల్లా ప్రతినిధి-** వికారాబాద్ జిల్లాలోని ఎన్కథల గ్రామంలో దాదాపు సభ్యులు వినాయక విగ్రహాలు ఊరేగింపుగా వెళ్లి నిమజ్జనా కార్యక్రమానికి బయలుదేరారు కోలాటం ఆట పోటీలతో భజన మండలిక సంఘం సభ్యుల ప్రజలు డీజే డ్యాన్సులతో కాజా బజ్జంత్రీలతో పాటల పాటలతో ఊరేగింపుగా తరలించారు చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ అనంతయ్య ప్రవీణ్ కుమార్ భాను కిరణ్ మహేందర్ నాగరాజు చంద్రయ్య హనుమాన్ మందిరంలో ప్రతిష్టించిన వినాయక విగ్రహానికి నారాయణరెడ్డి ఎల్లారెడ్డి నాగరాజు ప్రతాపరెడ్డి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీకాంత్ గౌడ్ మైపాల్ రెడ్డి శ్రీరాములు పాల్గొన్నారు

# ఆర్నకొండలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం




**చొప్పదండి, సెప్టెంబర్ 15 (నవభూమి):** చొప్పదండి మండల బి జె పి రూరల్ అధ్యక్షులు మావురం సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్నకొండ గ్రామంలో 134 బూత్ లో సంస్థాగత సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు సింగిరెడ్డి భూంరెడ్డి, మాజీ అసెంబ్లీ కన్వీనర్ మొగిలి సారయ్య, మండల ప్రధాన కార్యదర్శి గంకిడి వెంకటరమణా రెడ్డి, గొల్ల గట్టయ్య సీనియరు నాయకులు జుంగోని తిరుపతి గౌడ్, దొంతిసారపు సంపత్, మొగిలి మహేష్ పాల్గొన్నారు.

# గణేష్ మండపాల వద్ద అంగరంగ వైభవంగా అన్న ప్రసాదాలు





**కాటారం,సెప్టెంబర్ 15 నవభూమి ప్రతినిధి:** కాటారం మండలంలో పలు గ్రామాలలో వీధి వీధిన గణేష్ ఉత్సవాలు తొమ్మిది రోజుల నుండి అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు.ఆదివారం రోజున కాటారం భక్తాంజనేయ దేవాలయంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద గణపతి నవరాత్రుల్లో బాగంగా తొమ్మిదవ రోజు ప్రత్యేక పూజల నిర్వహించారు.పూజల అనంతరం మహా అన్నప్రసాద వితరణ నిర్వహించారు.ఎర్రగుంటపల్లె గణేష్ మండపం వద్ద విద్యార్థులకు సరస్వతి పూజలు నిర్వహించారు.తదుపరి మహా అన్న ప్రసాద వితరణ చేసారు.ఈ మండపం వద్ద మొదటి రోజు నుండి ప్రతిరోజూ మధ్యాహ్నం అన్నప్రసాద కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. నవరాత్రుల్లో బాగంగా తొమ్మిదవ రోజు గారెపల్లి గ్రామంలోని లక్ష్మీ దేవర ఆలయం లో గణేష్ మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి,ఉత్సవ కమిటీ ఆద్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ చేసారు.రెడ్డి గాండ్ల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద కూడా గణపతికి ప్రత్యేక పూజలు,కుంకుమ పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆదర్శనగర్ గణేష్ మండపం వద్ద కాలని వాసులు గణపతికి ప్రత్యేక పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించి, ఎకాహం భజన కార్య క్రమాన్ని ఏర్పాటుచేసి మహా అన్నప్రసాద వితరణ చేశారు. గారెపల్లి హనుమాన్ టెంపుల్ లో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని ఆదివారం సాయంత్రం దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద పిండి దీపాలతో చూడ ముచ్చటగా రకరకాల చిత్రాలలో అలంకరణ చేశారు.చింతకాని క్రాస్ గణేష్ నగర్ గణపతి మండపం వద్ద ఉత్సవ కమిటీ,భజన మండలి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. కాటారం లో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని కుంకుమ పూజలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.తొమ్మిదవ రోజు గణపతి పూజా కార్యక్రమంలో భక్తులు భక్తి శ్రద్ధలతో అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక కుంకుమ పూజలు,మహా అన్నదానాలు ఘనంగా నిర్వహించారు. పూజల అనంతరం వచ్చిన భక్తులకు అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# ప్రభుత్వం అధికారికంగా విలీనదినోత్సవం జరపాలి

## ■ సిపిఐ నాయకులు

**వీపనగండ్ల సెప్టెంబర్ 16 నవభూమి** 1948సెప్టెంబర్ 17వ తేదీన తెలంగాణ విలీన దినోత్సవం ప్రభుత్వం అధికారికంగా జరపాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరామ్, గోపాల్ డిమాండ్ చేశారు. వీపనగండ్ల మండలం బొల్లారం లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటవారోత్సవాలు సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. గాంధీ విగ్రహం వద్దగల అరుణ పతాకాన్ని గ్రామ శాఖ కార్యదర్శి చల్మారెడ్డి ఆవిష్కరించారు. పోరాటానికి నాయకత్వం వహించిన రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మగ్దుం మొహినుద్దీన్, ఐలమ్మ దొడ్డి కొమరయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడారు. తెలంగాణలో సిపిఐ నాయకత్వన ప్రజలను చైతన్యం చేసి గ్రామాల్లో ప్రజా కంటకులైన నిజాం తొత్తులుదొరలు భూస్వాములను తరిమికొట్టిన చరిత్ర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి ఉందన్నారు. ప్రజల కోసం 4500 మంది కమ్యూనిస్టులు ఈ పోరాటంలో అమరులయ్యారన్నారు. ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలన్న నాటి పోరాట యోధుల ఆశలు నేటికి ఫలించ లేదన్నారు. తెలంగాణ ప్రజలు ఎన్నో




సమస్యలను ఎదుర్కొంటున్నారని, అమరుల పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాడాలి అన్నారు. గోపాల్, గోపాలకృష్ణ, శ్రీనివాసులు, నరసింహ, విప్లవ గీతాలు ఆలపించారు. సిపిఐ నాయకులు లక్ష్మీనారాయణ, మహేష్, కుర్మయ్య, బాలరాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీ సభ్యత్వాలకు విశేష స్పందన

## ■ ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్ దుర్గం తిరుపతి





**కాటారం,సెప్టెంబర్ 15 నవభూమి ప్రతినిధి:** కాటారం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆదివారం బీజేపీ పార్టీ కార్యకర్తలు నిర్వహించారు.గారేపల్లి చౌరస్తాలో ఇల్లు ఇల్లు తిరగుతూ ప్రతి ఒక్కరూ భారతీయత జనతా పార్టీ సభ్యత్వాన్ని తీసు కోవాలని ప్రచారం ముమ్మరం చేసారు.యువత, మహిళలు బీజేపీ పార్టీ సభ్యత్వాన్ని తీసుకోవడం కోసం పెద్ద ఎత్తున ముందుకు వస్తున్నారని ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్ దుర్గం తిరుపతి అన్నారు.ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త ప్రతి ఒక్కరి ఇంటి వద్దకు వెళ్లి బిజెపి సభ్యత్వం తీసుకోమంటే సంతోషంగా తీసుకుంటున్నారు కావున భారతీయ జనతా పార్టీ కార్య కర్తలారా,నాయకుల్లారా ప్రతి ఒక్కరూ గడప గడపకు వెళ్లి పార్టీ సభ్యత్వాన్ని యువకులు మహిళా సోదరులు వ్యాపార వాణిజ్య వ్యాపార వేత్తలు ప్రతి ఒక్కరూ భారతీయ జనతా పార్టీలోకి ఆహ్వానిద్దం అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.కాటారం మండలంలో 4000 సభ్యత్వాలు చేయాలని మండల కమిటీ తీర్మానించడం జరిగింది అని అన్నారు.ఈ కార్య క్రమంలో పూసాల రాజేంద్రప్రసాద్ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,దుర్గం తిరుపతి ఫిలిం సెన్సార్ బోర్డు నెంబర్, జిల్లెల్ల శ్రీశైలం యాదవ్ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు, బొంతల రవీందర్ ముదిరాజ్, కొండ రాము నేత ,బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనాథ పిల్లలకు సహాయం అందించిన రఘుకు సన్మానించిన సిపిఐ నేతలు



**కురవి సెప్టెంబర్ 15 నవభూమి:** ఇటీవల సామాజిక మాధ్యమంలో వీడియో పెట్టి అనాథ పిల్లలు నాదుకోవాలని అభ్యర్థులతో 21 లక్షలు రూపాయలు సహాయం అందించిన గందరబోయిన రఘును సిపిఐ పార్టీ నేతలు ఆదివారం సిపిఐ కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ సామాజిక మాధ్యమం ద్వారా వీడియోలు సృష్టించి పేదలకు సహాయం చేయాలని అభ్యర్థన తో ఎందరో లేని వరికి సహాయం చేయడం గొప్ప విషయమని వికలాంగులకు వీల్ చైర్లు, ఆహారం లేని పేదలకు ఆహార అందించడం, భజన పేట అనాథ పిల్లలకు ఇరవై ఒక్క లక్షల రూపాయలు సేకరించి వారి బ్యాంక్ అకౌంట్ ఫిక్స్ డిపాజిట్ చేయడం గొప్ప విషయం అని వారు కొని ఆడారు. యువత మంచి ఆలోచనతో ఇతరులకు సహాయం చేయాలని ఆలోచనతో ఉండాలని రఘుని ఆదర్శంగా తీసుకొని పలువురు సహాయ అర్థం చేయాలని కోరారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ తాను చేసిన ఈ సహాయాన్ని గుర్తించి సిపిఐ నాయకులు సన్మానించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ విధంగానే ప్రోత్సహిస్తే ఎన్నో సహాయర్థాలు చేస్తానని రఘు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నల్లు సుధాకర్ రెడ్డి, మండల నాయకులు కర్ణం రాజన్న తదితర నాయకులు ఉన్నారు.

# ఘనంగా జరిపిన గణేష్‌ని పుష్పాభిషేకం, కుంకుమ పూజ, అన్నదాన కార్యక్రమం



**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి సెప్టెంబర్ 15 ( నవభూమి ):** భీమారం మండల కేంద్రంలో 40 సంవత్సరాలుగా గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా భీమారంలోని పద్మశాలి వాడలోనీ పద్మశాలి యూత్ గణేష్ మండలి వద్ద ఆదివారం రోజున వేద పండితులు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో కుంకుమ పూజ, పుష్పాభిషేకం,అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వేద పండితులు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా పద్మశాలి వాడలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్న పద్మశాలి యూత్ గణేష్ మండలి వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు గుడి మల్ల వెంకటేశ్వర్లు, బండి శ్రీరాములు, బండి రాజం, గుడిమల్ల నరహరి, రామళ్ల గణేష్, మాటేటి సాగర్, సిరిపురం మధుకర్, ఉల్లి రాజయ్య, రామళ్ల పోశం,బండి రాజు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# 40 లీటర్ల సారా స్వాధీనం: నలుగురి అరెస్ట్

**కొత్తగూడెం సెప్టెంబర్ 15 నవభూమి ప్రతినిధి:** ఖమ్మం ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం భద్రాచలం వద్ద ఆదివారం రూట్ వాచ్ వాహనాల తనిఖీలను నిర్వహిస్తుండగా సారా రవాణా చేస్తోన్న నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 40 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నారు . గుండువారి గూడెం నుంచి సారపాకకు తరలిస్తుండగా కె. రమేష్, ఎం.శారద, వి. హెడ్మా హెడ్మ, ఎస్. గంగను అరెస్ట్ చేసి 40 లీటర్ల ఐడీఎల్, ఒక ఆటో ఒక బైక్ మొబైల్ ఫోన్ లు స్వాధీనం చేసుకున్నారు. కేసును భద్రాచలం ఎక్సయిజ్ ఎస్‌హెచ్‌ఓకు అప్పగించారు.

# శివాలయం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ





**నర్సాపూర్ నవభూమి:** మండల కేంద్రమైన కొల్చారం శివాలయ ప్రాంగణంలో వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చివరి రోజైన ఆదివారం నాడు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో మొట్టమొదటి గణనాథుడు సుమారు 53 సంవత్సరాలుగా ఇక్కడ వినాయక ఉత్సవాలు నిర్వహిస్తున్నారని వెల్లడించారు శివాలయ ప్రాంగణంలో ప్రతి సంవత్సరం వినాయక నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు ప్రతిరోజు గణనాథునికి పూజలు నిర్వహించి సామూహిక కార్యక్రమాలు నిర్వహిస్తూ భక్తిశ్రద్ధలతో భజనలు చేస్తూ ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గణనాథుని ప్రసాదాన్ని స్వీకరించారు ఈ కార్యక్రమంలో వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు వడ్ల ప్రభాకర్ ,జూలకంటి నాగేందర్, జూలకంటి సంగమేశ్వర్ (కండక్టర్), గంగసాని రాజిరెడ్డి, అశోక్ గౌడ్, నింగొల్ల చెన్నయ్య, చింతల బాలరాజ్, ఆకుల సిద్ధిరాములు, ముత్యం రఘు, తమ్మలి సంతోష్ కుమార్, రాజేందర్ గౌడ్, సిహెచ్ భాస్కర్, తమ్మలి నవీన్, దొంకెన మల్లేశం, కుమ్మరి నాగరాజ్, పాండ్ర వెంకటేశం, శ్రీనివాస్, సార సుదర్శన్, పాల్గొన్నారు.

# కార్వాన్ కుల్సుంపుర మహాగణపతికి ప్రత్యేక పూజలు చేసిన బీఆర్ఎస్ కార్యకర్త అరుణమ్మ

**కార్వాన్ 15 సెప్టెంబర్ ( నవభూమి):** హైదరాబాద్ నగరంలోనే కాదు దేశవ్యాప్తంగా గణేష్ చతుర్ధికి ఒక ప్రత్యేకత ఉంది. విఘ్న నాయకుడు, పార్వతీతనయుడు వినాయక స్వామిని వివిధ రూపాలలో కొలిచి భక్తులు తరిస్తారు. తొమ్మిది రోజులు గణపతి నవరాత్రులుగా పిలువబడే ఈ పర్వదినానికి పిల్లాపాప, యువత మహిళలు చిన్న పెద్ద అందరూ అందరూ భక్తీ పారవశ్యంలో మునిగి తేలుతారు. ఈ నేపథ్యంలో నగరంలోని
కార్వాన్ కులుసుంపుర లో ఏర్పాటుచేసిన మహా గణపతికి బిఆర్ఎస్ సీనియర్ కార్యకర్త అరుణమ్మ
కుటుంబ సమేతంగా ప్రతేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణమ్మ కుటుంభ సభ్యులు సంధ్య, పద్మా, సంధ్య, స్వర్ణ ,సాహితీ, సంధ్యారాణి, యశ్వంత్ తదితరులు పాల్గొని గణనాయకుడు వినాయకునికి ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని రాష్ట్రం రాష్ట్ర ప్రజలు అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుకు సాగాలని కోరుకున్నట్టు అరుణమ్మ తెలియజేశారు.



# గణేష్ నిమజ్జనం,శోభాయాత్ర ప్రశాంతంగా నిర్వహించాలి

■ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే





**కాటారం,సెప్టెంబర్ 15 నవభూమి ప్రతినిధి:** గణేష్ శోభాయాత్ర జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రశాంత వాతావరణంలో జరగాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపిఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో ఏర్పాటు చేసిన నిమజ్జన ప్రాంతాల లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టామని, గణేష్ శోభాయాత్ర, నిమజ్జనం సందర్భంగా ప్రజలు,గణేష్ ఉత్సవ కమిటీలు,పోలీసుల సూచనలను పాటించాలని ఎస్పీ తెలిపినారు.గణేష్ నవరాత్రులు జిల్లాలో ప్రశాంతంగా జరిగాయనీ, అలాగే గణేష్ శోభాయాత్ర, గణేష్ నిమజ్జన కార్యక్రమాలను ప్రజలు సంతోషకరమైన, ఆరోగ్యకరమైన వాతావరణంలో నిర్వహించు కోవాలని, ఇప్పటికే పోలీసు శాఖ 300 మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తు నిర్వహిస్తుందని,గణేష్ నిమజ్జనం శోభయాత్ర ప్రశాంతంగా, శాంతియుతంగా జరిగేలా పగడ్బందీ చర్యలు తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.నిమజ్జనం చేసే చెరువులు, కుంటలు, నదుల వద్ద ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.గణేష్ ఊరేగింపు సమయంలో గ్రామాల్లో విద్యుత్ తీగల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.నిమజ్జనం కోసం కండిషన్లో ఉన్న వాహనాలు మాత్రమే గణేష్ శోభాయాత్రకు వినియోగించాలని అన్నారు. గణేష్ వినాయక ప్రతిమను ఊరేగించే వాహన డ్రైవర్లు జాగ్రత్తగా ఉండాలని,మద్యం తాగి వాహనం నడుప రాదని, తాగి నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈతరాని వారు ఎట్టి పరిస్థితుల్లో నిమజ్జన సమయంలో నీళ్లలో దిగకూడదని ఎస్పీ సూచించారు.నిమజ్జనం రోజున వాహనాలపై డీజేతో కూడిన మ్యూజిక్ సిస్టం వినియోగించ కూడదని, అలాగే ఇతర మతాలను గాని, ఇతర వర్గాలకు చెందిన వ్యక్తులను లక్ష్యంగా చేసుకొని ఎలాంటి రెచ్చగొట్టే పనులు,వాఖ్యలు చేయ వద్దన్నారు.చిన్నారులను,వృద్ధులను నిమజ్జన ప్రాంతాలకు తీసుకు రావద్దని,తల్లిదండ్రులు తమ పిల్లల్ని జాగ్రత్త చూసుకోవాలని ఎస్పీ కోరారు. జిల్లాలో ప్రశాంతంగా శోభ యాత్ర,నిమజ్జన నిర్వహణ కోసం ఇప్పటికే అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉత్సవ కమిటీ సభ్యులు, శాంతి కమిటీ సభ్యులతో పోలీసు అధికారులు సమావేశం నిర్వహించారని,ఎవరయినా శాంతిభద్రతల విఘాతం కలిగిస్తూ,చట్ట వ్యతిరేక కార్య కలాపాలకు పాల్పడితే సంబధిత వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని,ఏదైనా సంఘటన జరిగితే నిర్వహకులు వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 కు తెలియజేయాలని,అలాగే ప్రజలు సామాజిక మాధ్యమాల్లో వచ్చే ఎలాంటి వదంతులు,పుకార్లను నమ్మవద్దని ప్రజలను జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే కోరారు.

# గణేష్ నిమజ్జన శోభాయాత్రను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి



**(మందమర్రి సెప్టెంబర్ 15 నవభూమి)** మందమర్రి మండల పరిదిలో సోమవారం జరుగు గణపతి నిమజ్జన శోభాయాత్ర ను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఆదివారం మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులకు పలు సూచనలు సూచించారు.గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు వారి నియమాలు ఖచ్చితంగా పాటించాలని తెలిపారు.అధిక సౌండ్ నిచ్చే డీజేలకు ఎట్టిపరిస్థితుల్లోనూ అనుమతి లేదని తెలిపారు. విగ్రహాలను తీసుకువెళ్లే వాహనాలపై మద్యం మత్తులో ఉన్నవారిని అనుమతించకూడదని ఇట్టి విషయాన్నీ ఉత్సవ కమిటీ నిర్వాహకులు దృష్టిలో పెట్టుకోవాలని తెలిపారు.శోభయాత్రలో రెచ్చగొట్టే నినాదాలు చేయడం, మత స్థలాల దగ్గర ఊరేగింపులను ఆపడంవంటివి చేయరాదని సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగేలా ప్రవర్తించరాదని ఆయన తెలిపారు. ప్రతి విగ్రహం నిమర్జనం వీలైనంత త్వరగా బయలుదేరాలని,వాహనాలపై పరిమితికి మించి భక్తులు వెళ్లకూడదని తెలిపారు.ప్రధాన గణేష్ నిమజ్జనం రూట్లో సిసి కెమెరాల ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కెమెరాలు పూర్తిగా పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానం చేయడం జరిగిందని, 24 గంటలు పూర్తిగా సిబ్బంది పర్యవేక్షణలో ఉంటాయని తెలిపారు. గణేష్ నిమర్జన శోభాయాత్ర ప్రశాంతంగా జరిగేందుకు పోలీస్ వారికి సహకరించాలని కోరారు

# నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన సిఐ సర్వయ్య





**కురవి సెప్టెంబర్15 నవభూమి:** గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను ఆదివారం స్థానిక ఎస్సై సతీష్ తో పాటు రూరల్ సీఐ సర్వయ్య పరిశీలించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ నిమజ్జన ఏర్పాట్లను పగడ్బందీగా నిర్వహించాలని అవసరమయ్యే ఏర్పాట్లను ఎలా చేస్తున్నారని పంచాయతీ సెక్రటరీ విజయలక్ష్మిని అడిగి తెలుసుకున్నారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేసి గొడవకు కారణమైన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సీఐ సర్వయ్య ఎస్సై సతీష్ ను ఆదేశించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ శోభయాత్ర,నిమజ్జనంలో నిర్లక్ష్యం వహించద్దు

■ **యంత్రాంగం సలహాలు,సూచనలు తప్పక పాటించాలి: జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.**

**కాటారం,సెప్టెంబర్ 15 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండే కాకుండా వరంగల్, ములుగు జిల్లాల నుండి విగ్రహాలు వచ్చే అవకాశం ఉందని,పల్లె, పట్టణాల పరిధిలో కొలువు దీరిన గణనాథులు నిమజ్జనానికి కాళేశ్వరం గోదావరి ఘాట్ వద్దకు వస్తారని, వారి కోసం పటిష్ఠ ఏర్పాట్లు చేశామని తెలిపారు.మండపాల నిర్వాహకులు తమతో వచ్చే భక్తులను తీసు కెళ్లడంతో పాటు వారిని తిరిగి క్షేమంగా ఇంటికే చేర్చే వరకు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఏదేని చిన్న సంఘటన జరిగినా దానిని సామ రస్యంగా పరిష్కరించేలా చూడాలన్నారు.9 రోజుల పాటు ప్రత్యేక పూజలు అందుకున్న అనంతరం సోమ,మంగళవారాల్లో గంగమ్మ ఒడికి తరలనున్న గణనాథులు నిమజ్జన ఏర్పాట్లు పూర్తి పటిష్ఠ పర్యవేక్షణలో ఉంటాయని తెలియజేసారు.జిల్లా వ్యాప్తంగా వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను భక్తులు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. పల్లె, పట్టణాల్లో భక్తి పారవశ్యంతో ఆదిదేవుడిని పూజించారు. నవరాత్రి ఉత్సవాలు ముగియ నుండడంతో సోమ, మంగళవారం జిల్లాలో వినాయక నిమజ్జనోత్సవ వేడుకలు జరగనున్నాయి.జిల్లా నలుమూలల నుంచే కాక వరంగల్,ములుగు వంటి దూర ప్రాంతాల నుండి విగ్రహాలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పటిష్ఠ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఆదివారం నిమజ్జన పర్యవేక్షణ ప్రత్యేక అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏటా కాళేశ్వరం వద్ద నిమజ్జనం జరుగుతుందని తెలిపారు.ఈ నేపథ్యంలో భక్తులు తగిన జాగ్రత్తలు పాటిస్తూ నిమజ్జన ఉత్సవాలను ఆనందంగా ముగించేలా అధికారులకు,పోలీసుల కు సహకరించాలని సూచించారు.పర్యవేక్షణ కు జిల్లా అధికారులకు విధులు కేటాయించినట్లు తెలిపారు. తగు జాగ్రత్తలు పాటిస్తే గణనాధుని నిమజ్జన కార్యక్రమాలను ఎలాంటి సంఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో జరుపు కోవచ్చని పేర్కొన్నారు.విగ్రహాలను యంత్రాంగం నిర్దేశించిన ప్రాంతాల్లోనే నిమజ్జనం చేయాలని కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు

**నిమజ్జనంలో భక్తులు పాటించాల్సిన అంశాలు**

నిమజ్జన శోభాయాత్ర లో గణనాధులను తీసుకెళ్లే వాహనాల డ్రైవర్లు జాగ్రత్తగా



ఉండాలి.ఎలాంటి పొరపాట్లు జరగకుండా అనుభవజ్ఞులైన డ్రైవర్లను ఎంచుకుని వారికి తగిన సూచనలివ్వాలి. డ్రైవర్ మద్యం, మత్తు పానీయాలు,పదార్థాలకు దూరంగా ఉండాలి.డ్రైవర్ పక్కన ,వాహనం ముందు భాగంలో ఎవరినీ కూర్చోనివ్వకూడదు.అలాగే, ప్రతిమ వద్ద ఎక్కువ మంది ఉండకుండా చూసుకోవాలి.రహదారులపై గుంతలు,విద్యుత్ తీగల విషయంలో అప్రమత్తంగా ఉండాలి.

**శోభాయాత్ర లో జాగ్రత్తలు**

ఉత్సవ సమితి బాధ్యులు,భక్తులు,పోలీసుల సూచనలు పాటించాలి. శోభాయాత్రలో పూర్తిగా సంయమనం పాటించాలి.యువకులు ఎలాంటి ఉద్వేగాలకు గురవకుండా క్రమ పద్ధతి పాటించాలి.విగ్రహాలను మండపం నుంచి వాహనం పైకి చేర్చే సమయాన విద్యుత్ తీగల విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలి.సెట్టింగు ల సమీపంలో బాణా సంచాలు పేల్చకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

**నిమజ్జన సమయంలో**

నిమజ్జన సమయంలో అధికార యంత్రాంగం ఏర్పాటు చేసే క్రేన్లు, తదితర వాటి సమీపంలోకి వెళ్లకూడదు.పోలీసులు, నిమజ్జనం చేసే సదరు నిర్వాహకుల హెచ్చరికలు కాదని భక్తులు నీటిలోకి దిగేందుకు ప్రయత్నం చేయొద్దు.ఎట్టి పరిస్థితుల్లోనూ నీళ్లలోకి దిగకూడదు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు పూర్తిస్థాయి లో సామరస్య పూర్వక వాతావరణం ఉండేలా చూడాలి.నిర్వాహకులు శాంతి, సామరస్య పూర్వకంగాఉండాలి.ప్రధానంగా ఊరేగింపు సమయంలో ఆధ్యాత్మిక చింతన ప్రజ్వరిల్లేలా మన సంస్కృతి, సంప్రదాయాల భక్తి పాటలు,నృత్యాలు, కోలాటాలు పెట్టుకోవాలి. విగ్రహాలను తరలించే వాహనాల కండీషన్ సరిగా ఉండేలా చూడాలి. విగ్రహాలను ఘాట్ల వద్దకు కాకుండా వేరే చోట్లకు తీసుకెళ్లొద్దు. గుంపులుగా,పిల్లలతో రావొద్దు.ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా పోలీసు సిబ్బందికి సహకరించాలి.ఈ టెలి కాన్ఫరెన్స్ లో నిమజ్జన పర్యవేక్షణ ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చీమల దరి హనుమాన్ మందిరంలో ప్రతిష్టించిన గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు లక్ష రూపాయలకు దక్కించుకున్న వినాయకుని లడ్డు



**వికారాబాద్ సెప్టెంబర్ 15 నవభూమి జిల్లా ప్రతినిధి–** విమల్ దరి గ్రామంలో హనుమాన్ మందిరంలో ప్రతిష్టించిన వినాయక విగ్రహానికి 9 రోజులు పూజలు అందుకొని ఆదివారం నిమజ్జనానికి తరలించారు సప్త భజనలు సప్త కీర్తనలతో భాజా భజంత్రీలు కోలాటాల ఆటల పాటల మధ్య వినాయక విగ్రహాన్ని ఊరేగించారు అనంతరం గణేష్ ఉత్సవ సమితి లక్ష 1 రూపాయికి 11 కమిటీ ఆధ్వర్యంలో మొదటి లడ్డు కైవసం చేసుకున్నారు రెండవ లడ్డును గ్రామానికి చెందిన దయాకర్ రెడ్డి 13 వేల రెండు వందలకు వేలంపాటలు దక్కించుకున్నాడు వేలం పాటలో లడ్డులు కొన్న భక్తులకు గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించి సత్కరించారు అనంతరం అన్నదాన





కార్యక్రమం నిర్వహించారు సంఖ్యలో పాల్గొన్నారు

# కుటుంబ కలహాలతో ఉరి వేసుకొని కేటీపిఎస్ ఉద్యోగి ఆత్మహత్య

**పాల్వంచ సెప్టెంబర్ 15 నవభూమి ప్రతినిధి:** కుటుంబ కలహాల కారణంగా కేటీపీఎస్ ఏడవ దశలో జేపీఏగా పని చేస్తున్న మల్లూరు శ్రీకాంత్ (35) ఆదివారం తన క్వార్టర్ లో ఉరి వేసుకొని ఆత్మహత్య కి పాల్పడిన సంఘటన ఇక్కడ చోటు చేసుకుంది. పట్టణ పోలీసులు ఇచ్చిన వివరాల మేరకు మృతుడు శ్రీ కాంత్ అతని కుటుంబ సభ్యుల మధ్య గొడవలు జరుగుతున్నాయని, అయితే జీవితం మీద విరక్తి చెందిన శ్రీ కాంత్ ఆదివారం మధ్యాహ్నం సుమారు ఒకటిన్నర గంటల సమయంలో తాను నివసిస్తున్న క్వార్టర్ లోని పైపుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పైపుకు వేలాడుతున్న అతనిని కాపాడేందుకు ప్రయత్నించినప్పటికి, అప్పటికే శ్రీ కాంత్ మృతి చెందటం తో పట్టణ పోలీసులకి సమాచార మందించారు. దీంతో పట్టణ ఎస్ ఐ సుమన్ సంఘటన స్థలానికి చేరుకొని, అక్కడి పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు. మృతుడి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించి, శవ పరీక్ష అనంతరం మృత దేహాన్ని బందువులకు అప్పగించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ ఎస్ఐ సుమన్ తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.



# ఇంటర్నేషనల్ హెచ్ఆర్‌పిపి కమిషన్ సేవ రత్న అవార్డు అందుకున్న జర్నలిస్ట్ రియాజుద్దీన్

## హర్షం వ్యక్తం చేస్తున్న జర్నలిస్టుల, ప్రజాప్రతినిధులు



**మెదక్ ప్రతినిధి నవభూమి–** ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ సేవ రత్న అవార్డ్స్ మెదక్ పట్టనానికి చెందిన జర్నలిస్ట్ రియజోద్దీన్ అందుకోవడం పట్ల మెదక్ జిల్లా జర్నలిస్టుల, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ సేవ రత్న అవార్డ్స్ 2024 లో భాగంగా మెదక్ పట్టణానికి చెందిన జర్నలిస్ట్, ప్రెస్ క్లబ్ సంయుక్త కార్యదర్శి, టీయూడబ్ల్యూజేయు రాష్ట్ర ఉపాధ్యక్షులు మహ్మద్ రియాజుద్దీన్ ను ఎంపిక చేసి ఆదివారం హైదరాబాద్ లో అందజేశారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపిన టియుడబ్ల్యూజేయు మెదక్ జిల్లా అధ్యక్షులు మహ్మద్ఇంతియాజుద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి మహ్మద్ యూసుఫ్ అలీ, ఉపాధ్యక్షులు సయ్యద్ సబ్దర్ అలీ, శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవార్డు అందుకోవడం చాలా సంతోషదాయకమని జర్నలిస్ట్ వృత్తి తో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న జర్నలిస్టు రియాజుద్దీన్ ను మనస్ఫూర్తిగా అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రీ హనుమాన్ గణేష్ మండల్ ఐటీడీఏ కాలనీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి సెప్టెంబర్ 15( నవభూమి):** భీమారం మండల కేంద్రంలో ఐటీడీఏ వాడలోని శ్రీ హనుమాన్ గణేష్ మండలి వద్ద ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శ్రీ హనుమాన్ గణేష్ మండలి సభ్యులు ప్రతిరోజు ప్రత్యేక పూజలు, భజన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలిపారు.





## తారు తీసి...కంకర కోసి..

# అసంపూర్తి రహదారులతో ఇబ్బంది

- దుమ్ము దూళితో ప్రజలు జీవనం
- రెండేళ్లు పూర్తయినా పూర్తికాని రహదారులు
- గర్భిణీ స్త్రీలు, వృద్ధులు, విద్యార్థులు భయం గుప్పిట్లో ప్రయాణం నరకం
- దుమ్ముతో కంటి సమస్య విద్యార్థులకు వచ్చే అవకాశం



**వెంకటాపురం నూగూరు :- నవభూమి-** రోడ్డు పై తారు తీసి కంకర పోసి వదిలేయడంతో దుమ్ము దూలితో జీవనం కొనసాగించవాల్సి వస్తుందాని వెంకటాపురం మండల కేంద్రంలోని గ్రామస్థులు రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. శనివారం వెంకటాపురం మండల కేంద్రంలోని శివాలయం వద్ద వెంకటాపురం నుండి భద్రాచలం వెళ్లాలనంటే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రెండు సంవత్సరాలు పూర్తి అయినా కాంట్రాక్టర్ పట్టించుకోవడం లేదని, అధికారులు ఇటు వైపు కన్నెత్తి చూడటం లేదని గ్రామస్థులు తెలిపారు. వందలాది లారీలు నిత్యం వస్తున్నాయని, ఇసుక కోసం రోడ్లపైన నిలవడంతో రాకపోకలకు మరింత ఇబ్బందులు పడుతూ దుమ్ము దూలితో అనారోగ్య సమస్యలు ఎక్కువ అవుతున్నాయని అన్నారు. ఏజెన్సీ రహదారులను అధికారులు పట్టించుకోవడమే మార్చారు అంట్టు గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం వాటర్ క్యూరింగ్ కూడా చేయడం లేదన్నారు. ఓట్లు కోసం తప్ప ప్రజల అవసరాలు పట్టించుకొనేది ఇంకా ఎన్నాళ్ళు అంటూ ప్రజలు ఆరోపించారు.

కొత్త రోడ్డు కోసం ఉన్న రోడ్డును తవ్వి, కంకర పోసి వదిలేశారు. నెలలు గడుస్తున్నా రోడ్డు పనులు పూర్తి కాలేదు. రోజూ రాకపోకలు కొనసాగించే స్థానికులు, ప్రమాదాల బారినపడుతూ 'రోడ్డు వెయ్యండి బాబు' అంటూ అధికారులకు మొరపెట్టుకుంటున్నారు. గ్రామాల నుండి మండలాలకు రావాలంట్టే వేరే మార్గం లేకపోవడంతో ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సదరు గుత్తేదారు రోడ్డును తవ్వి కంకరపోసి వదిలేశారు. రెండు సంవత్సరాలు క్రితం మంచిగా ఉన్న రోడ్డును తీసి, కంకర పోసి వదిలిపెట్టారు. దీన్ని ఎవరూ పట్టించుకోకపోవడం వల్ల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాం. అధికారులు గానీ, ప్రజాప్రతినిధులు గానీ స్పందించి సకాలంలో రోడ్డు పూర్తయ్యేలా చూడాలని కోరుతున్నాం. రాత్రి వేళలో సరిగా కనిపించక స్లిప్? అయ్యి చాలా మంది ప్రమాదాలకు గురవుతున్నారు. రోడ్డు అసంపూర్తిగా ఉండటంతో పాటు కంకర రాళ్ల వల్ల ఇప్పటికే చాలా మంది గాయపడ్డారు స్థానికులు.

గుంతలు, కంకరతో నిండి స్థానికులు, వాహనదారులు నానా ఇబ్బందులు పడుతూ ప్రమాదాల బారిన పడుతున్నారు. అధ్వానమైన రోడ్లపై ప్రయాణిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ఎక్కడ పడితే అక్కడ గుంతులు పడినా పట్టించుకునే వారు కరువయ్యారు. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిరుజల్లులు కురిస్తే రోడ్లన్నీ చెరువును తలపిస్తుంది.. అలాంటిది భారీ వర్షం పడిందంటే ఇక సముద్రాన్ని తలపించేలా ఉంటోంది. చిన్నపాటి వర్షం పడితే ఆ గోతుల్లో నీరు చేరి చెరువు నిండుతుంది. దీన్ని గుర్తించని డ్రైవర్లు చిన్నచిన్న ప్రమాదాలకు గురవుతున్నారు. రాత్రి వేళల్లో ఈ రోడ్డులో ప్రయాణించడం సాహసమేనని అంటున్నారు. కాగా.. నగరంలో రోడ్లు మరింత నరకంగా మారుతున్నాయి. రోడ్లపై గుంతలు ఏర్పడడంతో వాహనదారులు, పాదాచారులకు తిప్పలు తప్పడం లేదు. లెక్కలేనన్ని గోతులపై గతిలేక ప్రయాణం సాగిస్తున్న వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నాయి. దీంతో భారీ వర్షం పడగానే రోడ్లన్నీ గుంతలుగా మారుతున్నాయి.

వాహనదారులు మాట్లాడుతూ.. ఇక్కడ రాత్రి వేళలో ప్రమాదాలు జరిగే అవకాశం వుందని, ప్రాణనష్టం జరుగకముందే చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు. రోడ్లు గుంతలు పడ్డ ఎవరు పట్టించుకోరని ఆగ్రహం వ్యక్తం చేశారు. మా బాధ ఎవరికి చెప్పుకోవాలేక పోతున్నానని అన్నారు. లీడర్లు పాలకులు వాళ్ల తీరు మారరని మండిపడ్డారు. కేవలం ఓట్లు కావాలని వస్తారు.. సమస్యలు పరిష్కరించమంటే కనిపించరంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు అలాగే తయారీ అయ్యారని వాపోయారు. వర్షం పడితే రోడ్లు మాకు నరకం చూపిస్తున్నాయని అన్నారు. రోడ్లు మరింత అద్వానంగా తయారయ్యాయని తెలిపారు. దీనికి తోడు రోడ్లు తవ్వి ఎక్కడికక్కడ వదిలేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో రోగాలు వస్తున్నాయని, వర్షం పడగానే చెరువుల్లా అయితాయి రోడ్లు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైనేజ్ వాటర్ గుంతలు ఎక్కడ ఎప్పుడు రోడ్లపై ఏమవుతుందో అర్థం కాదన్నారు. గోతులమయంతో మేము ఇబ్బందులు పడుతున్నమంటూ వాపోయారు. ఉన్నత అధికారులు ఇప్పటికైనా స్పందించి త్వరగా రహదారులు పూర్తి చేయాలనీ వెంకటాపురం గ్రామస్థులు కోరుతున్నారు. రాస్తారోకో సందర్భంగా ఇరు వైపులా వందలాది వాహనాలు ఇసుక లారీలు నిలిచి పోయాయి. సమాచారం తెలుసుకున్న వెంకటాపురం ఎస్సై రవికుమార్ పోలీస్ సిబ్బంది అక్కకడికి చేరుకొని వారితో చర్చలు జరిపారు. రోడ్డు సమస్యను ఉన్నతాధికారులకు తెలియజేసి, సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం తో రాస్తారోకో విరమించారు.







# దేవరంపల్లి గ్రామంలో ఘనంగా వినాయక నిమజ్జనం

## పోటీపడి లడ్డులు సొంతం చేసుకున్న గ్రామస్తులు







**వికారాబాద్ సెప్టెంబర్ 15 నవభూమి జిల్లా ప్రతినిధి-** మోమిన్ పేట మండల పరిధిలోని దేవరంపల్లి గ్రామంలో వినాయక విగ్రహాలను బాజా భజంత్రీలతో డప్పు వాయిదాలతో భజన కీర్తనలతో నాతో కొలతల ఆటల పోటీలతో భారీగా ఊరేగింపు గా వెళ్లి భారీ వినాయకులను గ్రామ సమీపంలో చెరువులో నిమజ్జనం చేశారు నిమజ్జనానికి ముందు లడ్డూలను వేలం వేశారు హనుమాన్ మందిరం దేవాలయం లడ్డూలు 22వేలకు వంశి పోచమ్మ దేవాలయంలో 17 వేలకు మైపాల్ రెడ్డి హనుమాన్ మందిరం లోని మూడవ లడ్డు ప్రభాకర్ రెడ్డి 5 వేలకు చేసుకున్నాడు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో భజన మండలి భక్తులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# గణేష్ మండపం వద్ద సరస్వతి పూజలు,దీపాలతో అలంకరణ





**కాటారం, సెప్టెంబర్ 15 నవభూమి ప్రతినిధి:** కాటారం మండల కేంద్రం లోని గారె పల్లి లో గల కొట్టే ప్రభాకర్ ఇంటి వద్ద ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద ఆదివారం సాయంత్రం భక్తులు, మహిళలు మండపం ముందు పిండి దీపాలతో రకరకాల చిత్రాలలో అలంకరణ చేశారు. అనంతరం విద్యార్థులకు ఉత్సవ కమిటీ ఆధ్వర్యం లో సరస్వతి పూజలు నిర్వహించారు.పిల్లలకు ఉత్సవ కమిటీ సభ్యులు నోట్ బుక్,పెన్నులు బహుకరించారు.వచ్చిన భక్తులకు అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్య క్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు,భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# బాల్ రెడ్డి గూడెంలో అందరికీ ఆదర్శంగా మట్టి వినాయకుని తయారుచేసిన వివేకానంద యువజన సంఘాల సభ్యులు





**మోమిన్ పేట సెప్టెంబర్ 15 నవభూమి** మోమిన్ పేట మండలంలోని కాలుష్యాన్ని నియంత్రించేందుకు కాలుష్యాన్ని నియంత్రించేందుకు వివేకానంద యూత్ అసోసియేషన్ ఆదివారంలో మట్టి వినాయకుని ప్రతిష్టించారు గ్రామ ప్రజలకే కాకుండా మండల ప్రజలు దండుపతండాలుగా సైతంలాలుగా వచ్చి మట్టి వినాయకుని పూజలు చేసుకుంటున్నారు ప్రస్తుత సమాజంలో మట్టి వినాయకు లను ఏర్పాటు చేయడం గర్వకారణం అని మండల ప్రజలు ప్రశంసలు కొట్టిస్తున్నారు

# గోపాలపురంలో 25వ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు





**అశ్వాపురం సెప్టెంబర్ 15 నవభూమి:** అశ్వాపురం మండలం, గోపాలపురం గ్రామంలో 25వ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గత తొమ్మిది రోజులుగా అంగరంగ వైభవంగా సిల్వర్ జూబ్లీ వేడుకలను ఆఖరి రోజు 25 కేజీల భారీ కేకును గోపాలపురం యూత్ వినాయక కమిటీ సభ్యులు గ్రామస్థులు కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం మాహా అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వామి వారి 25 కేజీ ల లడ్డు పాట నిర్వహించారు ఈ లడ్డు వేలం లో నల్గొండ వాసులు ఇంజం లక్ష్మ రెడ్డి 25 కేజీ ల మొదటి లడ్డును19,500 రూపాయలు కి కైవసం చేసుకున్నారు. రెండవ లడ్డును గాదె చంద్ర ప్రసాద్ రెడ్డి 21,500 వందుల రూపాయలు కు కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి దాతలు విగ్రహధాత కర్ణం వెంకటనర్సయ్య –రమణమ్మ దంపతులు, 25 కేజీ లడ్డు ధాత మదమంచి సత్యనారాయణ – సుజాత దంపతులు అన్నధానం నిమిత్తం వేణుగోపాల్ – స్రవంతి దంపతులు 15000 వేల రూపాయలు గోపాలపురం యూత్ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహా అన్నదాన కార్యక్రమానికి 1000 మంది భక్తులు స్వామి వారి తీర్థ ప్రసాదలు, అన్నప్రసాద స్వీకరించి స్వామీ వారి ఆశీస్సులు పొందారు.

# ఆకతాయి చేష్టలకు పగిలిన ప్రభుత్వ పాఠశాల టీవీ



**అశ్వారావుపేట రూరల్ సెప్టెంబర్ 15 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలం మామిళ్ళవారిగూడెంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల నందు డిజిటల్ విద్యను పేద విద్యార్థులకు అందించుటకు తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో నూతనముగా ప్రవేశపెట్టినది. డిజిటల్ స్క్రీన్ ఎల్సిడి విద్యను ప్రభుత్వ పాఠశాలలో ఉన్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు ప్రైవేట్ స్కూళ్లలో చదివే విద్యార్థుల కంటే దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉండాలని డిజిటల్ క్లాసులను ప్రవేశపెట్టినది. 9వ తరగతి పదవ తరగతి గదిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డిజిటల్ స్క్రీన్ ఎల్సిడి టీవీని పెట్టినారు. రాత్రి సమయాలలో మామిళ్ల వారి గూడెం హైస్కూల్ నందు పదవ తరగతి గదుల్లో ఎల్సిడి స్క్రీన్ టీవీని అగతాయలు రాళ్లతో టీవీని బద్దలు కొట్టినారు. సుమారు రెండు లక్షలు నష్టం జరిగింది. పాల్వంచ డి.ఎస్.పి.శరత్ కుమార్ అశ్వరావుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ స్కూల్ వద్దకు వచ్చి పరిశీలించినారు. అశ్వరావుపేట సబ్ ఇన్స్పెక్టర్ శివరామకృష్ణ పర్యవేక్షణలో భద్రాద్రి కొత్తగూడెం నుంచి ఫింగర్ ప్రింట్ నిపుణులతో పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు

# ఆర్యవైశ్య గణేష్ ఉత్సవ మహా అన్నదానం

## ప్రారంభించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రరావు





**కల్లూరు, నవభూమి, సెప్టెంబర్ 15:** కల్లూరులో గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేసి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాలలో భాగంగా ఆదివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టగా, జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్ రావు హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి, స్వయంగా భక్తులకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.